ఆంధ్రజ్యోతి

andhrajyothy.com ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 25.4 । కనిష్ఠం 22.9



నిజామాబాద్
జిల్లా వార్తలు

5

సోమవారం 22 జూలై 2024


• నాగేపూర్‌లో అలుగు పారుతున్న ఊర చెరువు


• అలుగుపారుతున్న కప్పల వాగు


• కందకుర్తి వద్ద ప్రవహిస్తున్న వరద

ఎడతెరిపిలేని వర్షం

- జిల్లాలో పొంగిపొర్లుతున్న వాగులు, కుంటలు
- నిండుతున్న జలాశయాలు, నీటమునిగిన పంటలు
- పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయం
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

నిజామాబాద్, జూలై 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో వరుసగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు, జలాశయాలు జలకళను సంతరించుకుంటున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద పెరుగుతోంది. మంజీరా, గోదావరి నదులకు క్రమేపి వరద పెరుగుతోంది. ఎడతెరపి లేకుండా పడుతున్న వర్షాలతో మంజీరాలో కొంతమేర వరద వస్తుండగా కందకుర్తి వత్త గోదావరికి వరద పెరుగుతోంది. భారీ వర్షాలతో వస్తున్న వరదతో ఎస్సారెస్పీలో క్రమంగా నీటి మట్టాలు పెరుగుతున్నాయి. జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. జిల్లాలో పడుతున్న వర్షాలు రైతులకు ఊరటనివ్వగా ఏకధాటిగా పడుతున్న ఈ వర్షాలతో భూగర్భ జలమట్టాలు కూడా కొంతమేర పెరుగుతున్నాయి. ముసురుతో పాటు భారీ వర్షాలు పడుతుండటం వల్ల జనజీవనం కొంతమేర స్తంభించగా జిల్లాలోని పలు గ్రామాల పరిధిలో వాగులు పొంగుతున్నాయి. భారీ వర్షాలు పడటంతో కప్పలవాగు, పెద్దవాగుల్లో నీళ్ల పొంగిపొర్లుతున్నాయి. చెక్‌డ్యామ్‌లు నిండి పోయాయి. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల పరిధిలో భారీ వర్షాలు పడటంతో చెరువుల్లోకి నీళ్లు భారీగా చేరుతున్నాయి. ఈ డివిజన్ పరిధిలోని చిన్న, పెద్ద వాగుల్లోకి భారీగా నీళ్లు వచ్చి చేరాయి. ముప్కాల్ మండలం వేంపల్లిలో అత్యధికంగా 185.5 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది.


• ఆర్మూర్‌లో నీట మునిగిన పొలాలు


• కందకుర్తి వద్ద ప్రవహిస్తున్న వరద


• ఖిల్లా డిచ్‌పల్లి చెరువులో చేరిన నీరు

జిల్లాలో 88.1 మి.మీ. వర్షం

జిల్లాలో సరాసరి 88.1మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో 57 మిల్లీమీటర్లపైనే వర్షం పడింది. ప్రతీ మండలంలో ఎక్కువ మొత్తంలో వర్షం పడ టం వల్ల కొన్ని గ్రామాల పరిధిలోని పంట చేనుల్లో వరదనీరు చేరింది. జిల్లా వ్యాప్తంగా పడుతున్న వర్షాలతో చెరువుల్లో కూడా వరదనీరు చేరుతుంది. కొన్ని గ్రామాల పరిధిలో వాగులు పొంగడం వల్ల వరదనీరంతా చెరువుల్లోకి వస్తున్నాయి. జిల్లాలో 996 చెరువులు ఉండగా ప్రస్తుతం పడుతున్న భారీ వర్షాలతో వరద వచ్చి చేరుతుండటంతో రైతులు కూడా ఊరట చెందుతున్నారు. జిల్లాలో కప్పలవాగుకు ఎక్కువగా వరద రావడం వల్ల చెక్‌డ్యామ్‌లు కూడా నిండటంతో పాటు వరదనీరు పొంగిపారుతోంది.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద క్రమేపి పెరుగుతోంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంతో పాటు జిల్లాలో వర్షాలు పడుతుండటంతో వరద వచ్చి చేరుతుంది. గోదావరితో పాటు మంజీరా నుంచి కూడా ఈ వరద మొదలు కావడంతో నీటిమట్టాలు మరింత పెరిగే అవకాశం కన్పిస్తుంది. ఐదు రోజులుగా పడుతున్న వర్షాలతో

ఎస్సారెస్పీకి పెరుగుతున్న నీటిమట్టం..

ప్రాజెక్టులోకి 8 టీఎంసీల వరకు వరదనీరు వచ్చి చేరింది. ఎస్సారెస్పీకి ప్రస్తుతం 18,518 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గాను 1067.50 అడుగుల నీళ్లు చేరాయి. ప్రాజెక్టులో 80.5 టీఎంసీలకు గాను 19.380 టీఎంసీల నీళ్లు వచ్చి చేరాయి.


• మంజీరా కింది బ్రిడ్జికి తాకి ప్రవహిస్తున్న వరద


• నికాల్‌పూర్, కోమటిపల్లి మధ్య అలుగు ఉధృతి

మంజీరాకు మొదలైన వరద

జిల్లాలో పడుతున్న వర్షాలతో మంజీరాకు క్రమేపి వరద పెరుగుతోంది. పోతంగల్, సాలూరా వద్ద వరదనీరు మంజీరాకు ఎక్కువ అవుతుంది. మంజీరాతో పాటు గోదావరి నుంచి వరద వస్తుండటంతో కందకుర్తి వద్ద నీటి మట్టం పెరుగుతోంది. గోదావరి, మంజీరా, హరిదా నదుల ద్వారా ఈ వరద వస్తుండటంతో కందకుర్తి వద్ద నీటిమట్టాలు పెరుగుతున్నాయి. మరో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు ప్రకటించారు. పూర్తి స్థాయిలో వరద పెరిగితే శ్రీరాంసాగర్‌కు కూడా వరద పోటెత్తే అవకాశం ఉంది. జిల్లాలోని మంజీరాతో పాటు వాగులు పొంగుతుండటంతో చెరువులు నిండి భూగర్భ జలాలు పెరిగితే వానాకాలంతో పాటు యాసంగి పంటకు ఢోకా ఉండదని రైతులు భావిస్తున్నారు.


• మెండోరాలో నీట మునిగిన పొలాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : బోధన్ ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్

బోధన్‌రూరల్ : మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ప్రజలు అత్యవసరం అయితే తప్ప.. చెరువులు, కుంటల వద్దకు వెళ్లవద్దని బోధన్ ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్ తెలిపారు. వర్షం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ పోల్స్ వద్దకు చిన్నారులు వెళ్లకుండా చూడాలని ఆయన సూచించారు. కాగా, సాలూర అంతర్రాష్ట్ర పాత వంతెనకు తగిలి మంజీరా నది ప్రవహిస్తోంది. శక్కర్‌నగర్ నుంచి పాత బోధన్ వెళ్లే దారిలో రోడ్డుపై, షర్బత్ కెనాల్ వద్ద వర్షపు నీరు పొంగిపొర్లుతోంది. కాలువ వద్ద ప్రవాహిస్తున్న నీటిలో ప్రజలు చేపలు పడుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బోధన్ డివిజన్‌లో అత్యధిక వర్షపాతం రెంజల్‌లో నమోదైనట్లు అధికారులు తెలిపారు. రెంజల్ మండలంలో 102.8 మి.మీ, కోటగిరిలో 61.4మి.మీ, బోధన్‌లో 84.2 మి.మీ, వర్నిలో 58.4మి.మీ, మోస్రాలో 68.0మి.మీ, ఎడపల్లిలో 98.0మి.మీ, రుద్రూర్‌లో 52.4మి.మీ, చందూర్‌లో 63.8మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్ తెలిపారు.


• పొంగిపొర్లుతున్న కప్పల వాగు


• బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

ఘనంగా బోనాల పండుగ

బోనాల వేడుకల్లో పాల్గొన్న ధన్‌పాల్‌పెద్దబజార్, జూలై 21: నగరంలోని వినాయక్‌నగర్‌లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన మహాలక్ష్మి అమ్మవారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని కోరారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయ పండుగలో ఒకటి బోనాల పండుగ అని, రాష్ట్ర వ్యాప్తంగా ఆషాడమాసంలో ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో బోనం చేసి అమ్మవారిని కొలవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ పంచరెడ్డి లావణ్య, లింగం, బీజేపీ నాయకులు ప్రభాకర్, ఆనంద్, పవన్, పల్నాటి కార్తిక్, హరీష్, బాబిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పిన
వేగుచుక్క దాశరథి


కవి దాశరథి కృష్ణమాచార్య జయంతి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

• ప్రముఖ కవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

నిజామాబాద్ రూరల్, జూలై 21: సమాజంలో జరుగుతున్న ఘటనలకు చలించి వాటిని మానవీయ కోణంలో తన రచనల ద్వారా సమాజాన్ని మేల్కొలిపిన వేగుచుక్క దాశరథి కృష్ణమాచార్య అని, తెలంగాణ సమాజానికి ఆయన మార్గదర్శకుడని ఎమ్మెల్సీ ప్రముఖ కవి, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో "దాశరథి 99వ జయంతి సభ" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోరటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గోరటి వెంకన్న మాట్లాడుతూ.. దాశరథి కృష్ణమాచార్యా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్ల అకృత్యాలను నిరసిస్తూ తెలంగాణ ప్రజల కోసం తన గొంతుకను విప్పాడని గుర్తుచేశారు. దాశరథి ఊరూరా తిరుగుతూ సమాజంలోని స్థితిగతులు తెలుసుకుంటూ తెలంగాణ ప్రజల్లో చైతన్యం రగిలించారని అన్నారు. దాశరథి కేవలం కవిగానే కాక సినిమా రచయితగా వందల పాటలు రాశారన్నారు. ఉర్దూలో ఉన్న గాలిబ్ గీతాలను తెలుగులోకి అనువదించారని తెలిపారు. మానవ పరిణామాన్ని కళ్లకు గట్టినట్లు దాశరథి రచించిన "ఆ చల్లని సముద్రగర్భం దాచిన బడబానలమెంతో" అనే గేయం ఇప్పటికీ సామాన్యుల నోళ్లలో నానుతుందని దాన్ని ఎక్కడో ఒకచోట తప్పకుండా పాడుకుంటారన్నారు. ఏ మత గ్రంథాల్లో లేనివిషయాలు మానవతా విలువలు దాశరథి రచనల్లో కనిపిస్తాయన్నారు. కవి అన్నవాడు నిత్యం రగిలిపోతూ జ్వలిస్తూ కవితను ప్రసవించాలన్నారు. కవి సహజంగానే ప్రశ్నిస్తాడని, ప్రశ్నించనివాడు అసలు కవేకాదన్నారు. సమాజంలోని అసమానతలు ప్రశ్నిస్తే, కుళ్లను కడిగివేసేవాడే నిజమైన కవి అన్నాడు. పద్యాన్ని చాలా గొప్పగా రాసిన అద్భుతమైన భావకవి, వ్యవహారిక సత్యాన్ని తన రచనల రూపంలో దాశరథి సులువుగా అందరికీ అర్థమయ్యే శైలిలో చెప్పాడని అన్నారు. కవులు సమాజం పక్షాన, శ్రమజీవుల పక్షాన ఉండాలన్నారు. పసిపాప నవ్వువంటి స్వచ్ఛమైన కవిత్వం రావాలని సూచించారు. క్రమేనా మనుషుల్లో వివేకం నశించి క్రూరత్వం పెరిగిపోతోందని, ఇది సమాజానికి మంచిదికాదన్నారు. వివేకవంతులు సైతం ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళనకరమన్నారు. కవులు రచయితలు ప్రజల కోసం కేవలం పదినిమిషాలు కేటాయించి వారి కష్టాలను రాస్తే అదే దాశరథికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు తిరుమల శ్రీనివాస్, క్యాతం చంద్రశేఖర్, సాయిబాబు, దారం గంగాధర్, చింతల గంగదాస్, సిర్పలింగం, ఎన్.దాసు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ల
బదిలీలు

- ఇతర జిల్లాల నుంచి జిల్లాకు కేటాయింపు

నిజామాబాద్ అర్బన్, జూలై 21: సాధారణ బదిలీలలో భాగంగా మల్టీ జోన్-1, మల్టీజోన్-2 పరిధిలో పనిచేస్తున్న జిల్లాకు చెందిన తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లను స్పౌజ్ కేటగిరి, నాలుగేళ్లుగా ఒకేచోట పనిచేస్తుండటంతో సొంత జిల్లాకు బదిలీ చేస్తూ సీసీఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. మల్టీజోన్-1 పరిధిలో పనిచేస్తున్న జిల్లాకు చెందిన తహసీల్దార్లు కవితారెడ్డి, సంతోష్‌రెడ్డిలను నిజామాబాద్ జిల్లాకు కేటాయించారు. నిజామాబాద్‌లో పనిచేస్తున్న శ్రీధర్‌ను స్పౌజ్ కేటగిరిలో జిల్లాలోనే కొనసాగిస్తున్నారు. నిర్మల్‌లో పనిచేస్తున్న విఠల్‌పతంను స్పౌజ్ కేటగిరిలో జిల్లాకు కేటాయించారు. ఎంఏ ఖలీమ్, శ్రీలతలను స్పౌజ్ కేటగిరిలో జిల్లాలో కొనసాగిస్తున్నారు. ఆదిలాబాద్‌లో పనిచేస్తున్న టి.పద్మజ నాలుగేళ్లుగా అక్కడ పనిచేస్తుండటంతో ఆమెను నిజామాబాద్‌కు కేటాయించారు. నాయబ్ తహసీల్దార్లలో మల్టీజోన్-2 పరిధిలో నిర్మల్‌లో పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్, హనుమాన్, జగిత్యాలలో పనిచేస్తున్న శ్రీలేఖలను నిజామాబాద్‌కు కేటాయించారు. సీనియర్ అసిస్టెంట్‌లలో జోన్-1 పరిధిలో ఆదిలాబాద్‌లో పనిచేస్తున్న గుర్రం విజయలక్ష్మిని స్పౌజ్ కేటగిరిలో నిజామాబాద్‌కు కేటాయించారు. బదిలీ అయిన వీరు జిల్లాలో రిపోర్ట్ చేసిన అనంతరం వీరికి జిల్లాలో పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు.

వానలతో నీట మునిగిన వరి పంట

ఆర్మూర్‌టౌన్, జూలై 21: పట్టణంలోని ఆలూర్ బైపాస్ రోడ్డు వద్ద వరి పంట నీట మునిగింది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వరి పంట నీట మునిగి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఊహించిన రైతులు నూతనంగా నిర్మించిన బ్రిడ్జి కింది నుంచి నీరు ప్రవహించే విధంగా తమ సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో పూడికను తొలగించారు. గత సంవత్సరం కురిసిన వర్షాలతో వేసిన పంటలతో పాటు రోడ్డు రాకపోకలు నిలిచిపోయాయి. ఒకనోక సందర్భంలో వాహనదారుని కుటుంబసభ్యులు నీటి ప్రవహానికి కొట్టుకుపోగా తృటిలో ప్రమాదం తప్పింది. ముందు జాగ్రత్తలు వహించాల్సిన మున్సిపల్, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ అధికారులు ఇప్పటి వరకు పరిశీలించకపోవడం విడ్డూరంగా ఉంది. బాధ్యతలు మరిచి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో రైతులు, ప్రజలు అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు రాబోయే కాలంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా వారు కోరుతున్నారు.



ఎడతెరిపిలేని వర్షాలతో వరి పంటలోకి చేరిన నీరు



కాలకృత్యాల కోసం పాఠశాల పరిసరాల్లోకి వెళ్తున్న బాలికలు

పాఠశాలలో కానరాని మరుగుదొడ్లు

- ఏడాదిన్నరగా 150మంది విద్యార్థుల నరకయాతన
- ప్రమాదకర స్థలాల్లో విద్యార్థుల మల, మూత్ర విసర్జన
- నెలకు రూ.200 చెల్లించి ఇతరుల ఇళ్లలో అధ్యాపకుల కాలకృత్యాలు
- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం



నిలిచిన భవన నిర్మాణ పనులు

వర్ని, జూలై 21: చదువుల తల్లి సరస్వతి ఒడిలో విద్యాబోధన అభ్యసించాల్సిన చిన్నారులు తాము గురువుల ద్వారా చక్కటి బోధన పొందుతున్నప్పటికీ కాలకృత్యాలు తీర్చుకోవడంలో మాత్రం నరకయాతన అనుభవిస్తున్నారు. ఇలా వారం, నెల రోజులు కాదు ఏకంగా ఏడాదిన్నర కాలంగా అదే దుస్థితి నెలకొంది. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం తగిలేపల్లి గ్రామంలో ఈ దుస్థితి ఏర్పడింది. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో 150మంది విద్యార్థిని విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారు. వీరితో పాటు ఎనిమిది మంది ఉపాధ్యాయులు పిల్లలకు విద్యాబోధన కొనసాగిస్తున్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల వసతి లేకపోవడంతో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.8లక్షల వ్యయంతో రెండు గదుల్లో మరుగుదొడ్ల నిర్మాణంను ఓ కాంట్రాక్టర్ చేపట్టాడు. దీంతో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అర్థాంతరంగా వదిలేశాడు. మరో రూ.2లక్షల వ్యయం సమకూరిస్తే పూర్తి వసతి అందుబాటులోకి వస్తుంది. మల, మూత్ర విసర్జనకు దారి లేక విద్యార్థిని విద్యార్థులు చెరువు కట్ట సమీపంలోని భయంకర పరిసరాల్లోకి రోడ్ల గల ఇళ్ల పరిసరాల మధ్యకు వెళ్లాల్సి వస్తోంది. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునులు ఎక్కడికెళ్లాలో తెలియక ఇతరుల ఇళ్లలో గల మరుగుదొడ్డికి ఒక్కొక్కరు నెలకు రూ.200లు చెల్లించి కాలకృత్యాలు తీర్చుకునే దౌర్భాగ్య స్థితి నెలకొంది. ఈ సమస్య పరిష్కారం కోసం పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోతోంది. ఇకనైనా పాఠశాలలో మరుగుదొడ్ల వసతి కల్పించాలని లేకపోతే ఆందోళను చేపడతామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

నెలకు రూ.200 చెల్లించి కాలకృత్యాలు..

: రత్నాకర్ రావు, ప్రధానోపాధ్యాయులు


కాలకృత్యాల కోసం ఇంతటి దౌర్భాగ్యాన్ని ఏ పాఠశాలలో చూడలేదు. ఐదుగురు మహిళా ఉపాధ్యాయులు, ముగ్గురు పురుష ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నాం. దీంతో గత్యంతరం లేక ఇతరుల ఇళ్లలో మరుగుదొడ్ల వసతి కోసం ఒక్కొక్కరు నెలకు రూ.200 చెల్లించాల్సి వస్తుంది. ఈ విషయాన్ని విద్యాశాఖ మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

పని పూర్తి చేస్తే ప్రత్యేక నిధులు విడుదల..

: వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, వర్ని

తగిలేపల్లి పాఠశాలలో అసంపూర్తిగా మిగిలిన మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఎవరైన ముందుకు రావాలి. అందుకు చేసిన పనులకు ప్రత్యేక నిధులను మంజూరు చేస్తాం. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కాలకృత్యాలకు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం.

గ్రామదేవతలకు జలాభిషేకం



జలాభిషేకం చేసేందుకు వలగొడుగులతో వెళ్తున్న గ్రామస్థులు

జక్రాన్‌పల్లి, జూలై 21: వర్షాలు కురువాలని పంటలు పండాలని గ్రామస్థులు కోరకుంటూ అర్గుల్, కొలిప్యాక్ గ్రామాల్లో గ్రామ దేవతలకు గంగనీళ్ళతో జలాభిషేకం చేశారు. ఈ రెండు గ్రామాల్లో గంగనీల్ళను ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామదేవతకలు జలాభిషేకం చేవారు. గ్రామాలలో గ్రామదేవతలకు నైవేద్యాలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఈ గ్రామాల్లో ప్రజలు వనభోజనాలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో అర్గుల్, కొలిప్యాక్ వీడీసీ చైర్మన్‌లు మధుసూన్‌రెడ్డి, ఇంద్రగౌడ్, క్యాషియర్ అల్లూరి బాస్కర్‌రెడ్డి, మాజీఎంపీపీ దికొండ హరిత శ్రీనివాస్, మాజీసర్పంచ్‌లు గోర్తపద్మరాజేందర్, ఆత్మకూర్ గంగు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కోటగిరి వాసికి డాక్టరేట్

కోటగిరి, జూలై 21: మండల కేంద్రానికి చెందిన రమేష్‌కు ఉత్తర తెలంగాణలోని సంగారి(మోచి) కమ్యూనిటీలో మారుతున్న జీవన ఉపాధి పరిస్థితులపై అధ్యయనంలో భాగంగా డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సీ పాఠశాల ఆవరణలో రమేష్ బాల స్నేహితులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ నుంచి పీహెచ్‌డీని పూర్తి చేశారు. 2017నుంచి 2024వరకు యూనివర్సిటీకి పరిశోధన గ్రంథ సమర్పించడంతో యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను పొందారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు విఠల్ గౌడ్, రాములు, సుధాకర్, సాయిలు, శ్రీనివాస్, ఓమయ్య, కొయగూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హసాకొత్తూర్‌లో వలగొడుగు ఉత్సవం



వలగొడుగుతో ఊరేగింపులో పాల్గొన్నా వీడీసీ సభ్యులు

కమ్మర్‌పల్లి, జూలై 21: మండంలోని హసాకొత్తూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వలగొడుగు ఉత్సావాన్ని ఘనంగా నిర్వహించారు. పవిత్ర గోదావరి నుంచి గంగాజలాలను తెచ్చి స్థానిక మహదేవ స్వామి ఆలయ నుంచి వలగొడుగు ఊరేగింపు నిర్వహించారు. వర్షాలు కురవాలని పంటలు పండాలని గ్రామయావత్తు అయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గ్రామదేవతలకు డప్పువాయిద్యాలతో వెళ్లి నైవేద్యాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షుడుకొమ్ముల రజనికాంత్, కమిటీ సభ్యులు రాజుల చిన్నబాబయ్య,రాధారపు నర్సయ్య, పెద్దిధన్‌రాజ్, అంజి, లింబాద్రి,ఆదర్శ్, గణేష్, భరత్, నర్సయ్య, వినయ్, శ్రీను,చైతన్య, శివప్రసాద్,సురేష్, రవితేజ, చిన్నగౌడ్, ఈశ్వర్‌తదితర గ్రామస్తులు,గ్రామగంగపుత్ర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా తపస్వి రామారావు మహరాజ్ జయంతి

బోధన్‌రూరల్,జూలై21: బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండాలో తపస్వి రామారావు మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌నగర్ తండా వాసులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భోగ్‌భండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవిదాస్ నాయక్, శంకర్, రావూజీ, విఠల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నందిపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా శౌరిబాబు

నందిపేట, జూలై 21: మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో నూతన కార్యవర్గం ఏర్పాటైంది. నందిపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా గాడిపత్రి శౌరిబాబు ఎన్నికైనారు. అలాగే కార్యదర్శిగా గోపినాథ్, కోశాధికారిగా హెచ్ నర్సయ్య నియమితులైనారు. ముఖ్యఅతిధులుగా హాజరైన లయన్స్ క్లబ్ గవర్నర్లు లక్ష్మి, పి.బాబురావులు నూతన అధ్యక్షుడి శౌరిబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో రీజినల్ ఛైర్మెన్ అనీల్ పటేల్, జోనల్ ఛైర్మెన్ టి.సుదీర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు దారం భూమన్న, పెద్దోల్ల దేవన్న, బొంకం గంగారెడ్డి, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మెండోరలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీల్‌కుమార్

మెండోర,జూలై21: మండల కేంద్రానికి చెందిన మాకూరి వినోద్ బెహరన్‌లో మూడు రోజుల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించి ఓదార్చారు.ఈసందర్భంగా మృతుడి భార్య తన భర్త మృతదేహాన్ని త్వరగా వచ్చేలా చూడాలని వేడుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మృతదేహాన్ని స్వగ్రామానికి వచ్చేలా చూస్తానని అన్నారు. అనంతరం మంగళి రాజు తల్లి ఇటీవల చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను, వడ్ల రవి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్తింటి ముత్యంరెడ్డి, టౌన్ అధ్యక్షుడు గుండోజి రవి, కాంగ్రెస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్టకు పొంచి ఉన్న ప్రమాదం

- పోతుల కుంటకు పొంచి ఉన్న ముప్పు!
- చెరువు కట్టను తొలగిస్తూ రోడ్డు విస్తరణ
- పునర్నిర్మాణం ఎప్పుడో ?
- ఆందోళనలో రైతులు



పోతుల కుంట ప్రధాన తూము వరకు కట్టను తవ్వేసిన దృశ్యం

బోధన్‌రూరల్,జూలై21: సాలూర మండల సరిహద్దులోని 63వ నంబర్ జాతీయ రహదారికి అనుసంధానంగా బోధన్ పట్టణ శివారు నుంచి సాలూర అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు వరకు 8.3కిలో మీటర్ల పొడవునా నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా నాగన్‌పల్లి, సాలూర క్యాంప్, సాలూర గ్రామాల శివారులలో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. సాలూర క్యాంప్ శివారులోని పోతుల కుంట చెరువు కట్టను అనుకుని చేపట్టిన బైపాస్ రోడ్డు విస్తరణ పనులు చేపడుతుండడంతో చెరువు కట్టను తొలగించారు. చెరువు ప్రధాన తూము అంచు వరకు కట్టను తవ్వేశారు. తూము వద్ద పడమర నుంచి తూర్పు దిశలో సుమారు 50నుంచి 70అడుగుల మేర పొడువునా చెరువు కట్టను రెండు నెలల క్రితమే తొలగించారు. చెరువు నివారణ పర్యవేక్షణ నీటి పారుదల శాఖ పరిధిలో ఉంది. ఈ యేడాది వర్షాలు సకాలంలో ప్రారంభం అవుతాయని వాతావరణ శాఖ పేర్కొంటుండగా చెరువు కట్ట పునర్నిర్మాణంలో జాప్యం జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విస్తరంగా వర్షాలు కురిస్తే చెరువులో చుక్కనీరు నిల్వ ఉండే పరిస్థితి ఉండదు. రోడ్డు విస్తరణ పనులను పర్యవేక్షిస్తున్న నేషనల్ హైవే ఆథారిటి పరిధిలో చెరువు కట్ట పునర్నిర్మాణం బాధ్యత ఉంటుందని నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు.

● గొలుసు కట్టు చెరువు

పోతుల కుంట చెరువు కింద సాలూర గ్రామ రైతుల సాగు భూములు 50 నుంచి 60ఎకరాల వరకు ఉంటాయి. దిగువన ఉన్న రామక్క చెరువు, ఫత్తేపూర్ చెరువులకు పోతుల కుంట అనుసంధానంగా ఉంటుంది. చెరువులో వర్షం నీటి శాతం పెరిగితే దిగువన ఉన్న రామక్క చెరువులోకి వదులుతారు. ఈ చెరువు నుండి ఫత్తేపూర్ చెరువుకు మళ్లిస్తారు. ఈ మూడు చెరువు కింద వందలాది ఎకరాల సాగు భూములు ఉన్నాయి. వర్షాకాలంలో ఈ భూముల్లో వరిసాగు చేస్తారు. చెరువు కట్ట పునర్నిర్మాణం పనులు యుద్ద ప్రతిపాదికన చేపట్టకపోతే రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదముంది. నీటి పారుదల శాఖ అధికారులు చొరవ తీసుకుని నేషనల్ హైవే ఆథారిటీ అధికారులపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది.

చెరువును పరిశీలిస్తాం

సాలూర క్యాంప్ గ్రామ శివారులోని పోతుల కుంట చెరువును త్వరలోనే పరిశీలిస్తా. చెరువు కట్ట పునర్నిర్మాణం బాధ్యత నేషనల్ హైవే ఆథారిటీ పరిధిలో ఉంది. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడతాం. ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తాం.

- లోక్యా నాయక్, డీఈ, ఇరిగేషన్ శాఖ, బోధన్

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ

● రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి



పచ్చలనడ్కుడలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అన్వేష్‌రెడ్డి, రైతులు

వేల్పూర్, జూలై21: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతులందరికి రుణమాఫీ వర్తిస్తుందని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి ఆయన క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయడం చరిత్రాత్మకమని కొనియాడారు. రైతులసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం రైతులకు అనేక విధాలుగా ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని విధంగా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రూ.30వేల కోట్ల రుణమాఫీ చేయడం దేశంలో గొప్ప విషయమన్నారు. అనంతరం ఆర్‌డబ్ల్యుఎస్ నిధులతో గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన మంచినీటి బోరు ద్వారా నల్లాలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిజన (మాదిగ) కులస్తుల ఆధ్వర్యంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డిని శాలువ, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ పెద్ద చెరువుకు సాగునీరు అందించే చింతలూర్ గ్రామ పెద్దవాగు వద్ద నిర్మించిన మాటుకాలువను అన్వేష్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మోహన్, టక్కరి గంగాధర్, మాదిగ సంఘం సభ్యులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో నీట మునిగిన పంటలు

- మంజీరా నదికి స్వల్పంగా వరద
- త్రివేణి సంగమానికి జలకళ
- ఉమ్మడి మండలంలో భారీ వర్షం
- నికాల్‌పూర్, కోమటిపల్లి గ్రామాల మధ్య అలుగు ఉధృతి

రెంజల్,జూలై21: కష్టాన్ని ఇష్టంగా భావించి వ్యవసాయం చేసే రైతన్నల పాలిట ప్రకృతి ప్రకోపించి రైతన్నలకు తీవ్రంగా నష్టాన్ని మిగిల్చింది. మండలంలోని బోర్గాం, నీలా, కందకుర్తి, తాడ్‌బిలోలి గ్రామాల్లో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు పండిస్తున్న పంటలు నీట మునిగాయి. నెలల తరబడి కష్టపడి పంటలను బతికించుకునే ప్రయత్నాలు చేసిన రైతులకు ప్రస్తుతం ఒకేసారి ఎడతెరిపి లేకుండా భారీ ఎత్తున వర్షాలు కురవడంతో పంటలు నీట మునిగాయి. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. నీటమునిగిన పంటలను వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో భారీగా నీరు చేరడంతో పైరు త్వరగా కోలుకోవడానికి పొటాషియం నైట్రేట్ 20 గ్రాములు లీటర్ నీటి చొప్పున కలిపి పైరుపై పిచికారి చేస్తే నష్టాన్ని నివారించుకోవచ్చన్నారు. నష్టపోయిన పంట వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు.

●త్రివేణి సంగమానికి జలకళ

మండలంలోని కందకుర్తి ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన త్రివేణి సంగమానికి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో జలకళను సంతరించుకుంది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి నీరు వచ్చి చేరడంతో కందకుర్తి త్రివేణి సంగమం జలకళతో కొత్తశోభను తలపిస్తుంది. ఎగువ ప్రాంతమైన హరిద్ర, మంజీర నదులలో మొన్నటి వరకు చుక్కనీరు లేకుండా ఉన్న నదులు నేడు నీటి ప్రవాహం పెరగడంతో కళకళలాడుతున్నాయి. మూడు నదుల నుంచి నీరు వచ్చి చేరడంతో కందకుర్తి త్రివేణి సంగమం కొత్త పుంతలు తొక్కుతుంది. వీటికి తోడు స్థానికంగా కురుస్తున్న భారీ వర్షాలతో త్రివేణి క్షేత్రం నీటి ప్రవాహంతో పరుగులు తీస్తుంది. ఎగువ ఉన్న బాబ్లీ ప్రాజెక్టు గేట్లు తెరిచి ఉంచడంతో దిగువ ప్రాంతమైన కందకుర్తి గోదావరికి నీరు చేరడంతో మొన్నటి వరకు వెలవెలబోయిన గోదారమ్మ నేడు జలకళను సంతరించుకుంది.



భారీ వర్షంతో నీట మునిగిన వరిపంట

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో గత రెండు రోజులుగా ఓ మోస్తరు భారీ వర్షం కురిసింది. ఆదివారం కోటగిరి మండలంలో 61.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా పొతంగల్ మండలంలో 51మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు చెరువులు జలకళను సంతరించుకున్నాయి. పొతంగల్ మండలంలో మంజీర నదికి రెండు రోజుల క్రితం వరకు నీటి జాడ లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు మంజీర నదిలో వరద నీరు వచ్చి చేరింది. మంజీర నదిలో నీటి ప్రవాహంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరిపంటలకు వర్షం ఊపిరినిచ్చినట్లయింది. మరోవైపు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి పలు గ్రామాలలో పాత ఇళ్ల దెబ్బతిన్నాయి. రహదారులు చిత్తడిగా మారాయి. కొల్లూర్, దోమలెడ్గి వాగు పొంగి ప్రవాహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

భీమ్‌గల్ రూరల్: వరణుడు కరుణించడంతో ఎట్టికేలకు రెండు రోజులుగా కురుస్తున్న ముసురుపట్టిన వర్షానికి చెరువులు, కుంటలు, వాగులు జలకళను సంతరించుకున్నాయి. మొన్నటి వరకు నీళ్లలేక బోసిపోయిన వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆకాశం మొత్తం మేఘాలు కమ్ముకొని వర్షాలు కురుస్తున్నాయి. రైతులు ఒక్కసారిగా వరినాట్ల పనిలో నిమగ్నమయ్యారు. ఆలస్యమైన వరణుడు కరుణించడంపై రైతులు ఆనంధం వ్యక్తం చేస్తున్నారు. భీమ్‌గల్ కప్పలవాగు నిండుకుండను తలపిస్తోంది. వాగు అందాలను ఆస్వాదించారు. భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

డొంకేశ్వర్: గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుసున్న వర్షాలకు డొంకేశ్వర్ మండలం నికాల్‌పూర్, కోమట్‌పల్లి గ్రామాల మధ్య ఉన్న చెరువు అలుగు ఉధృతంగా పారుతుండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ఇదే సమస్య ఎదురవుతుందని గ్రామస్థులు మండిపడుతున్నారు. శనివారం రోజు కోమటిపల్లి గ్రామ రైతులు నికాల్‌పూర్ గ్రామం వైపు ఉన్న పంట పొలానికి వెళ్తున్న ఓ రైతు నీటి ప్రవాహానికి కొట్టుకుపోవడంతో స్థానికంగా ఉన్న ప్రజలు హుటాహుటిన రక్షించారు. దీంతో ఎటువంటి ప్రమాదం జరుగకుండా బయటపడ్డారు. వరద ప్రభావం ఎక్కువైతే రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని షాపూర్ నుంచి డొంకేశ్వర్ మండల కేంద్రానికి వెళ్ళాల్సిన వస్తుందని వాపోతున్నారు. చెరువులో నీళ్ల నిండక ముందే బ్రిడ్జి పనులు చేపడితే ఇబ్బందులు కలుగకుండా ఉండేవని ప్రజలు కోరుతున్నారు.

వృథాగా పడి ఉన్న కమ్మర్‌పల్లి బీసీ బాలుర వసతి గృహం



కమ్మర్‌పల్లి లోని బీసీ బాలుర వసతి గృహం

కమ్మర్‌పల్లి, జూలై 21: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో లక్షలు వెచ్చించి నిర్మించిన బిసి బాలుర వసతగృహం నిరక్షానికి నిలువుటద్దంగా నిలుస్తుంది ఈ భవనం వృధాగపడిఉన్నా ఏవరు పట్టించుకోకపోవడంతో అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా మారింది. స్థానిక పోలీస్టేషన్ వెనభాగంలోనే ఉన్నప్పటికి ఆకతాయిలకు భయంలేకుండా తమకిష్ట మెచ్చినట్లు ఈ భవనాన్ని వాడుకుంటున్నారు. ఈ భవనం పట్ల ఏవరికి క్షద్దలేకపోవడంతో భవనానికి అమర్చిన తలుపులు ఇనుప కిటికీలు, అందులోని ఫర్నిచర్ సైతం దొంగల పాలయ్యాయి. ఈ భవనాన్ని 2015 లో షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖ ఎస్సీ ఎస్పీ 2013-14 నిధులతు 80 లక్షలతో స్థానిక పోలీస్టేషన్ వెనకభాగంలో కూతవేటు దూరంలోనే నిర్మించారు. అయితే విద్యార్థుల సంఖ్యతక్కు ఉండడం, అదేసమయంలో మానాల గిరిజన ఆశ్రమ పాఠవాల మంజూరి కావడంతో గిరిజన గ్రామాల్లో వసతులుకలిగిన భవనం లేకపోవడం మానాలకు మంజూరైన పాఠశాల నూతన భవ ననిర్మాణం పూర్తి కాకపోవడతో కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోనిఈ భవనంలోనే మానాల ఆశ్రమపాఠశాలను కొనసాగించారు. సుమారు నూతన జిల్లాలు, మండలాల ఏర్పా టులో భాగంగా మానాల గ్రామాన్ని రాజన్నసిరిసిల్లా జిల్లా రుద్రంగి మండలానికి బదలాయించడంతో గిరిజన ఆశ్రమపాఠాలను హుటాహుటిన రుద్రంగి మండలకేంద్రానికి తరలించారు. నాలుగు నెలలపాటు తాత్కాలికంగా కొనసాగించిన ఆశ్రమపాఠశాల తరలించడంతో ఈభవనం పట్ల అదులో ఉన్న ఫర్నిచర్‌పట్ల ఏవరికి శ్రద్దలేకుండపోయింది. నిర్లక్ష్యం వీడి భవనంపట్ల పట్టించుకోవాలని, ఈభవనాన్ని వేరే కార్యాలయాం కోసం వినియోగించుకోవాలని ఆంధ్రజ్యోతిలో కథనాలువచ్చిన ఎవరుకూడ కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ప్రస్తుం ఈభవణం భవనం శిథిలావస్థకు చేరడంతో పాటు అసాంగిక కార్యక్రమాలు మందుబాబులకు అడ్డాగా మారింది, ఈటీవలే ఈభవనంలో ఫర్నిచర్‌ను గుర్తుతెలియాన వ్యక్తులు దోచుకుపోయారు. కాగా భవాన్నికున్న ఇనుప తలుపులు కిటికీలు వాటి ఫ్రేమ్‌లతో యుక్తంగా ఎత్తుకు పోయారు, ఈభవనం ఆవరణలో ఉన్న 10 మరుగుదొడ్లు, 10 స్నానాలగదులకున్న తలపులు ఎత్తుకు పోగా విద్యుత్ పరికరాలు స్విచ్ బోర్డులు ధ్వంచేసి వైర్లుసైతం దొంగాలించారు. లక్షల ఆస్తి దొంగల పాలవుతున్నా ఈభవనం వైపు ఎవరు కన్నేతి చూడకపోవడం కొసమెరుపు.



దొంగలపాలైన భవనం కిటికిలు

కార్టునిస్ట్ శివకు ప్రశంసాపత్రం

కమ్మర్‌పల్లి, జూలై 21: కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి వైద్యుడు డాక్టర్ శివ గీసిన కార్టున్‌కు మరో ప్రశంసాపత్రం దక్కింది. గత నెల రోజుల క్రితం సాగంటి ఆర్ట్ అకాడమి అన్‌లైన్ లో నిర్వహించిన కార్టున్ చిత్రాల పోటీల్లో ప్రహుఖ హస్యనటుడు పద్మశ్రీ బ్రహ్మానందంపై శివ గిసిన కార్టున్ చిత్రం ఎంపిక కావడంతో ఆయకు సంస్త ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఇదివరకు ఆయనకు పద్మశ్రీ ఎన్టీఆర్ ఆవార్డు, డాక్టర్ అబ్దుల్ కలాం ఆవార్డు, తెలుగు బుక్ఆఫ్ వల్డ్ రికార్డ్, తెలంగాణ బుక్ఆఫ్ రికార్డ్‌తోపాటు మరో 20 ఆవార్డులు ఆయన సొంతమయ్యాయి. శివ రికార్డులను, ఆవార్డులను సొంతం చేసుకోవాలని గ్రామస్తుల కోరుకుంటున్నారు.

పెరిగిపోతున్న సైబర్ మోసాలు



ఫోన్‌లో వచ్చిన మెసెజ్, బాధితుడు

డొంకేశ్వర్, జూలై21: సైబర్ క్రైమ్ అంటే మండల ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. పెరిగిపోతున్న పెరిగి పోతున్న సాంకేతికతను అసరగా చేసుకొని అందిన కాడికి దండుకుంటున్నారు. సులభంగా డబ్బులు సంపాదించడంపై దృష్టి పెట్టిన కేటుగాళ్ళకు దీనిని ప్రధాన పనిగా పెట్టుకున్నారు. గతంలో చోరీలు అంటే ఇంటి తలుపులు కిటికిలు పగులగొట్టి లోపలికి వెళిళ బీరువాలో ఉన్న నగలు డబ్బులను దొంగతనం చేసేవారు. కానీ పెరిగిన సాంకేతికతను ఉపయోగించుకొని ఇప్పుడు కంప్యూటర్ల ముందర కూర్చొని కూడా దొంగతనాలు చేయవచ్చని కేటగాళ్లు రుజువు చేస్తున్నారు. బ్యాంకు ఖాతాల్లో నుంచి డబ్బులు మాయం చేయడం కేటుగాళ్ళకు ఈజీగా అయిపోయింది. ఫోన్‌లోకి అప్లికేషన్స్ లింకులు యాప్‌లను పంపించి ఫోన్‌లో వాటిని ఓపెన్ చేయ్యగానే ఫోన్‌లో ఉన్న వివరాలు సైబర్ కేటుగాళ్ల ఆధీనంలోకి వెళ్ళిపోతున్నాయి. దీంతో బాధితులు ఫోన్‌లకు ఓటేసీలు పంపుతూ ఫోన్‌లు చేస్తూ తమ బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బులను కొలలగొడుతున్నారు.

ఇప్పటి వరకు మూడు సంఘటనలు.........

గుడిచిన పది నెలలు కాలంలో డొంకేశ్వర్ మండలంలో మూడు సంఘటనలు జరిగాయి. దీనిలో రెండు నూత్‌పల్లి యూనియన్ బ్యాంకు ఖాతాదారులు జరిగిన సంఘటనలు ఉన్నాయి. గత కొద్ది రోజుల క్రితం డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి గ్రామంలో పుండ్రు రాజేందర్ అనే రైతు వ్యక్తికి బ్యాంకు లోగోతో మెసెజ్ వచ్చింది. రైతు బంధు డబ్బులు ఖాతాలో జమైందేమోనని మెసెజ్‌ను చూశాడు. వెంటనే ఖాతా నుంచి రూ.5.36.700కట్ అయ్యింది. తాజాగా రెండు రోజుల క్రితం డొంకేశ్వర్ మండలం గంగాసరం గ్రామానికి చెందిన ముత్యంరెడ్డి, నూత్‌పల్లి యూనియన్ బ్యాంకు ఖాతాను తెరిచారు. ఆగస్టులో 22వ తేదీన తన కూతురు వెళ్ళి ఉంది. ఖర్చులు కోసం డబ్బులను అప్పుగా తెచ్చుకున్నాడు. తెలియని నెంబర్ నుంచి ముత్యంరెడ్డి వాట్సాప్‌లో బ్యాంకు లోగోతో లింకును క్లిక్ చేయ్యకుండానే ఆటోమెటిక్ యాప్ డౌన్‌లోడ్ అయ్యింది. ముత్యంరెడ్డి ఫోన్‌కు వరుసగా ఓటీపీలు వచ్చాయి. ఓటీపీలతో పాటు ఒక నెంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్ చేసిన వ్యక్తి హింది బాషలో మాట్లాడడంతో ఫోన్ ముత్యంరెడ్డి కట్ చేశాడు. దీంతో ఒక్కసారిగా ఖాతా నుంచి రూ.2లక్షలు, రూ.ఒక లక్ష చొప్పున ఒక్కసారిగా మొత్తం ఖాతా నుంచి రూ.416930 కట్ అయినట్టు ఫోన్‌కు మెసెజ వచ్చింది. దీంతో బ్యాంకుకు వెళ్ళిన ప్రవీన్‌రెడ్డి ఖాతాఅను లావాదేవీలు బంద్ చేయించారు. సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు స్థానిక పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేశాడు. అలాగే డొంకేశ్వర్ మండలం నడ్కుడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి సైబర్ కేటుగాడు తెలియని నెంబర్ నుంచి ఫోన్ చేసి బ్యాంకు వివరాలను చెప్పాలంటు ఒత్తిడి చేయడంతో జాగ్రత్తపడ్డ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితున్ని .జార్ఖండ్ చెందిన వ్యక్తిని పట్టుకున్నారు. కోర్టులో హాజరు పరిచారు.

గ్రామాల్లోకి చేరిన సైబర్ మోసాలు..............................

సైబర్ నేరగాళ్ల గతంలో పట్టణాలకు పరిమితమైన మోసాలు తాజాగా పల్లెల్లో ఉన్న ప్రజలపై పడింది. జిల్లాలో ఏదో ఒక చోట ఓ సైబర్ మోసం లేని రోజు అంటు లేదు అన్నట్లు రోజులు మారిపోయింది. కష్టపడకుండా కేవలం కేటుగాళ్ల కూర్చున్న చోటు నుంచి బాధితుల అకౌంటోల నుంచి లక్షలను మాయం చేస్తున్నారు. తలుపులు పగులగొట్టాల్సిన అవసరం ఉండకుండా గోడలకు కన్నం వేయాల్సిన పని లేకుంఆ కాలు బయట పెట్టకుండానే కావల్సినంత ఖాతా నుంచి దోచేసుకుంటున్నారు. టెక్నాలాజీకి అనుగుణంగా కాస్త కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండడం నాలుగు మాటలు మాట్లాడి ప్రజల్ని బురిడి కొట్టంచగలిగితే అదే అయుధం వాళ్ళకి. అది సైబర్ నేరస్థులు అనుసరిస్తున్నం తీరు తమ ఫోన్‌లోకి ఏదో వింత అపర్థతో కేటుగాళ్ల మెజెస్‌లను పంపిస్తారు. వాటిని మనం ఓపెన్ చేశామంటే తమ ఫోన్ అంతా కేటుగాళ్ళ ఆధీనంలోకి వెళ్ళిపోతుంది. దీంతో ఖాతాలో ఉన్న డబ్బులు అన్ని వాళ్ల మాయం చేయానికి సులువుగా ఉంటుంది. ఫోన్ వాడడంతో జాగ్రత్తగా లేకుంటే మాత్రం క్షణాల్లో లక్షలు మోసపోవానికి అవకాశం ఉంటుంది. సైబర్ మోసాలపై పోలీసులు, అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న ఏదో ఒక చోట సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకోవాల్సి వస్తుంది.

స్మార్ట్ ఫోన్‌లలో లింకులు ఓపెన్ చేయవద్దు.....

- రాహుల్, ఎస్సై



స్మార్ట్ ఫోన్‌లో తెలియని లింకులు అప్లికేషన్‌లను డౌన్‌లోన్ చేసుకోవద్దు బ్యాంకు అధికారులు వివరాలు కోసం ఫోన్‌లు చేయ్యారు ఒక వేళ అధికారులు మంటు ఫోన్‌లు వచ్చినట్లు అయితే అది ఫెక్‌కాల్‌గా గుర్తించాలి. వారికి వివరాలకు తెలుపవద్దు. ఒక వేళ బ్యాంకు నుంచి డబ్బులు కట అయినట్టు మెసెజ్‌లు వస్తే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయ్యాలి. బ్యాంకుకు వెళ్ళి బ్యాంక్ అకౌంట్‌లు లావాదేవీలు బంద్ చేయించాలి.

కూతురి పెళ్ళి కోసం తెచ్చుకున్నా.........

- ముత్యంరెడ్డి, గంగాసరం, బాధితుడు

ఆగస్టు 22వ తేదీన రోజు కూతురి పెళ్ళి ఉంది. డబ్బులను అప్పు తెచ్చుకొని నూత్‌పల్లి యూనియన్ బ్యాంక ఖాతాలో వేశారు. నాకు తెలియకుండానే సైబర్ నేరగాళ్ల 41.6930రూపాయలను నా బ్యాంకు ఖాతా నుంచి కొట్టేశారు. డబ్బులు కొట్టేసి వారం గడుస్తున్న ఇప్పటి వరకు ఎటువంటి పురోగత కనిపించడలేదు. పోలీసులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపి డబ్బులు రివకరి అయ్యే విధంగా చూడాలని నాకు జరిగినటువంటి సంఘటన మల్లీ పునరావృతం కాకుండా సైబర్ నేరాలపై మరింత పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి.

జాతీయ రహదారిపై గతుకుల ప్రయాణం

- మామిడిపల్లి వద్ద సింగిల్‌రోడ్డుతో అవస్థలు
- వర్షాలకు చిత్తడిగా మారిన రోడ్డు
- వాహనదారులకు తప్పని ఇక్కట్లు

ఆర్మూర్‌రూరల్, జులై21: ఆర్మూర్, నిజామాబాద్‌ల మధ్య మాక్లూర్ మండలం ఆడవిమామిడి పల్లి రైల్వే బ్రిడ్జి వద్ద వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆర్‌వోబీ నిర్మాణ పనులు నాలుగున్నర ఏళ్లగా సాగుతున్నాయి. పనుల జాప్యం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. 63వ జాతీయరహదారిపై నిత్యం వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. నిర్మాణ పనుల కారణంగా ప్రత్యామ్నాయంగా వాహనాలు వెళ్ళడానికి సింగిల్‌రోడ్డు వేశారు. ప్రజలు అసలైన కష్టాలు ఇక్కడే ఎదురవుతున్నాయి. అనేక వాహనాలు తిరుగుతుండడంతో దుమ్ముదుళితో గ్రామస్థులు, వాహనదారులు అవస్థలుపడుతున్నారు.

బురదమయమైన రోడ్డుతో ఇబ్బందులు...

రైల్వేబ్రిడ్జి పనులు చేపట్టడంతో ఒక వైపు నుంచి వాహనాలు వెళ్లడానికి సింగిల్‌రోడ్డు మాత్రమే వేశారు. ఇరుకు రోడ్డుపై ఇరువైపులా వాహనాలు వెళ్ళాలంటే కష్టంగా మారింది. దీనికి తోడు భారీ వాహనాలు రావడంతో తరచు ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతుంది. ప్రత్యామ్నాయంగా వేసిన సింగిల్‌రోడ్డు కూడా గుంతల మయంగా మారింది. దీనికితోడు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్డు మరింత గుంతలు మారి బురదమయంగా మారింది. వాహనదారులు బురద నుంచి తప్పించుకోవడానికి బ్రిడ్జి కింద ఉంచి సర్వీస్‌రోడ్డు మీదుగా వెళ్తున్నప్పటికీ అక్కడ కూడా వర్షపు నీరు నిలిచి బురద మయంగా మారింది. రోడ్డు పక్కనే పొలాల్లో గుంతలగా ఉండడం, కల్వర్టు ఉండడం కూడా వాహన చొదకులకు ఇబ్బందిగా మారి భయంభయంగా వెళ్ళాల్సి వస్తుంది. రాత్రి సమయంలో అజాగ్రత్తగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. పెద్దపల్లి, నిజామాబాద్‌రైల్వే లైన్ ద్వారా అనేక రైళ్లు వెళ్తుంటాయి. ముఖ్యంగా గూడ్స్ రైళ్లు వెళ్తుంటాయి. రైలు వచ్చే సమయంలో గేటు మూయడంతో ఇరువైపులా అనేక వాహనాలు నిలిచిపోయి రైలు వెళ్ళిన అనంతరం వాహనాలు కదలడానికి చాలా సమయం పడుతోందని ప్రజలు అభిప్రాయడుతున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం అప్రోచ్ రోడ్డు నిర్మాణాలకు రూ.15కోట్లు మంజూరు చేసినప్పటికీ నిధులు పక్కదారి మళ్ళడంతో ఎప్పుడో పూర్తి కావల్సిన పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి.



మామిడిపల్లి బ్రిడ్జి వద్ద రోడ్డు దుస్థితి

జిల్లా అంతటా ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



రామకృష్ణ ధ్యానమందిరంలో యజ్ఞం చేస్తున్న భక్తులు



సాయిబాబాను దర్శించుకున్న బోధన్ ఏసీపీ శ్రీనివాస్



కేదారేశ్వర ఆశ్రమంలో భక్తులను ఆశీర్వాదిస్తున్న మంగి రాములు

నిజామాబాద్ అర్బన్,జూలై 21: గురుపౌర్ణమి పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సాయిబాబా ఆలయాలు, దత్త ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని మాధవ నగర్ సాయిబాబా ఆలయం, దత్తాత్రేయ ఆలయం, తేనెసాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక వేడుకలను నిర్వహించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.నగరంలోని గంగాస్థాన్-2లోగల రామకృష్ణ ధ్యానమందిరంలో గురుపౌర్ణమి ఉత్సవాలను నిర్వహించారు. రామకృష్ణ పరమహంస అలాంటి గురువులు మనకు దొరకడం పూర్వ జన్మ సుకృతమని సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాంచందర్, బచ్చుగోపాల్, కిశోర్‌యాదవ్, శ్రీధర్, రాజేంద్రప్రసాద్, నాగేశ్వర్‌రావు, తోటరాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి:మండలకేంద్రంలోని శ్రీరామ మఠం, సాయిబాబా ఆలయంతోపాటు బాపూనగర్‌లోని సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎడపల్లి సాయిబాబా మందిరంలో జరిగిన గురుపౌర్ణమి వేడుకలలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్ పాల్గొని సాయిబాబాను దర్శించుకున్నారు. శ్రీరామ మఠంలో శ్రీరామ మఠం పీఠాధిపతి జయరాం మహారాజ్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ దంపతులు, మండల విద్యాధికారి రామారావు దంపతులు, జయరాం మహారాజ్, భక్తులు పాల్గొన్నారు.

వర్ని: వర్ని, చందూర్ మండలాల పరిధిలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. కోటయ్య క్యాంప్‌లో గల శ్రీ సాయిబాబా మందిరంకు భక్తులు పోటెత్తారు.

నవీపేట: మండలంలోని యంచలోని ఓం జగదాద్రి ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు.ఓం ఆదిశక్తియేంద్ర స్వామిగల్ చిత్రపటంతో పాటు పాదుకలకు పల్లకీసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

● లింగమయ్య గుట్టలో

మండల కేంద్రంలోని లింగమయ్య గుట్ట శివాలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగమయ్య గుట్ట ఆలయ వ్యవస్థాపకులు సిద్ధేశ్వర మహరాజ్‌కు బెల్లం, పండ్లతో భక్తులు తులాభారం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

మోస్రా: మండల కేంద్రంలోని విఘ్నేశ్వర దత్తసాయి మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశామని ఆలయ అర్చకులు నరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పుష్పలత రెడ్డి, మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

● రుద్రూరులో ఘనంగా గోపాల కాలువ ఉత్సవం

రుద్రూరు:ఆషాడమాసంలో వచ్చేవ్యాస పూర్ణిమను పురస్కరించుకుని అనవాయితీగా రుద్రూరు మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో ఆదివారం గోపాల కాలువ (ఉట్టికొట్టడం) ఉత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రుక్మిణి విఠలేశ్వర స్వామి చిత్రపటంతో భక్తులు సాయంత్రం గ్రామంలో ఊరేగింపు ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాయిలు,లలేందర్,పూజారిరామశర్మ, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పొతంగల్ సాయిబాబా ఆలయంలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బోధన్‌రూరల్: గురుపౌర్ణమి సందర్భంగా బోధన్ పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని సాయిబాబా ఆలయంతో పాటు పలు దేవాలయాల్లో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

రెంజల్:మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేదవ్యాస మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం జిల్లా ప్రమోటర్ సూరకత్తుల పెద్దన్న, మండల అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గంగపుత్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మెండోర: గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆదివారం వేకువజామున నుంచి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించారు. మెండోర మండలంలో పోచంపాడ్, మెండోర, వెల్కటూర్, బుస్సాపూర్, దూదిగాం గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెండోర శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి పల్లకీసేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:మండలంలోని పలు గ్రామాల్లో కొలువుదీరిన షిర్డీ సాయిబాబా ఆలయాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలంలోని ఉప్లూర్, హసాకొత్తూర్, బషీరాబాద్ గ్రామంలోని షిర్డీసాయిబాబా ఆలయాల్లో పూర్ణభిషేకం,అభిషేకం, పల్లకీ సేవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సాయిభక్తులతో పాటు గ్రామస్థులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:మండలంలో బర్ధిపూర్ శివారు మాధవనగర్‌లోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం బాబాకు కాగడ హరతి, పెద్ద ఎత్తున నిర్వహించి స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. ధర్మారం(బి) వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు.పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

ధర్పల్లి: మండల కేంద్రంలోగల గురు దత్తాశ్రమంలో ఆదివారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్ర త్యేక కార్యక్రమాలు పూజ, యజ్ఞం నిర్వహించారు. 9 రోజుల పాటు ఆశ్రమంలో గురుచరిత్ర పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలుక శంకర్, బుచ్చన్న, గంగాదాస్, రాజన్న, భక్తులు పాల్గొన్నారు.

నందిపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ కేదారేశ్వర ఆశ్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీమంగి రాములు మహరాజ్ భక్తులకు విబూది పెట్టి ఆశీర్వాదించారు.కౌల్‌పూర్ గ్రామంలోని శ్రీభూమయోగేశ్వర ఆశ్రమంలో వ్యవస్థాపకులు చింత ర మేష్ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

పెర్కిట్:ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చే శారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పొద్దుటూరి చరణ్‌రెడ్డి, పీసీ.గంగారెడ్డి, జిమ్మి రవి, ప్రశాంత్‌గౌడ్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

యోగాను జీవితంలో భాగస్వామ్యం చేయాలి



యోగా గురువులను సన్మానిస్తున్న దృశ్యం

నిజామాబాద్ రూరల్,జూలై, 21:క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉండటమే కాకుండా రోగాలు దరిచేరవని, జీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని యోగా గురువులు అభిప్రాయపడ్డారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోని పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగ గురువులకు సన్మానకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ.. ఈ హడావుడి యాంత్రిక జీవనంలో పలువురు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ఎలాంటి వ్యయభారం లేని యోగా గురువుల పర్యవేక్షణలో నేర్చుకుని ప్రతీ రోజు ఆచరిస్తే మంచి ఫలితాలుంటాయన్నారు. ప్రతీరోజు యోగా చేయడం వల్ల ఉత్సాహంగా, చురుకుగా ఉండగలుగుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో యోగారత్న ఎక్కొండ ప్రభాకర్, జె.కిషన్, జి.సాయన్న,బుచ్చన్న, సత్యనారాయణ, అంజనేయులు, జలందర్‌గౌడ్, రంజిత్, సంతోష్, నారాయణ, విజయ్‌కుమార్‌లకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కేంద్రాల యోగా సాధకులు, ఆరోగ్యాభిలాషులు పాల్గొన్నారు.

రాష్ట్ర తైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారులు



పతకాలతో క్రీడాకారులు

సుభాష్‌నగర్,జూలై 21: రాష్ట్ర తైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, మనోజ్‌కుమార్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాధవనగర్‌లో గల బీఎల్ఎన్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపికలో ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ పోటీలో 70 మంది క్రీడాకారులు పాల్గొనగా 40మంది క్రీడాకారులు బంగారు పతకాన్ని, 20మంది సిల్వర్ పతకాన్ని, 10 మంది రజత పతకాన్ని సాధించినట్లు తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 27,28 తేదీల్లో హైదరాబాద్‌లోని కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరుగుతాయని కోచ్ మనోజ్‌కుమార్ తెలిపారు.ఈ ఎంపికలో అసోసియేషన్ కోశాధికారి వెంకటరమణ, నేహా, గయాస్, తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

● రూ.5వేలు, 10సెల్‌ఫోన్లు స్వాధీనం

ఖిల్లా,జూలై, 21: నగరంలోని ఐదో టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న పది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.5వేల 2వందల నగదు, పది సెల్‌పోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ అశోక్ తెలిపారు. సమాచారం మేరకు పోలీసు కమీసనర్ కల్మేశ్వర్‌శింగనేవార్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం నాగా రం సమీపంలోని బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు దాడి చేయగా పేకాటాడుతున్నట్లు గుర్తించారు. వీరిని తదుపరి విచారణ కోసం పోలీసులకు అప్పగించగా ఎస్‌ఐ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

బోధన్‌రూరల్,జూలై21: మొక్కలను నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని బోధన్ రూరల్ ఎస్‌ఐ నాగనాథ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం పోలీసు సిబ్బంది గ్రామస్థుతో కలిసి ప్రభుత్వ ఖాళీ స్థలాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెట్టడంతోనే బాధ్యత తీరిపోదని వాటిని పెంచే బాధ్యతను ప్రతీ ఒక్కరు తీసుకుని భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవీపేటలో 11సెంటిమీటర్ల వర్షపాతం

నవీపేట,జూలై21: నవీపేటలో ఆదివారం 11సెంటిమీటర్ల వర్షపాతం కురిసింది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలలోని 13చెరువులు పూర్తిగా నిండి అలుగు పారుతున్నాయి. మండలంలో 91చెరువులకు గాను 50 చెరువులకు పైగా సగానికి కంటే ఎక్కువగా నీటి మట్టం పెరగగా ఆయా చెరువులకు వరద ప్రవాహం కొనసాగుతుంది.



నాగేపూర్‌లో అలుగు పారుతున్న ఊర చెరువు

కమ్మర్‌పల్లి:శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం 8 గంటల వరకు కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో (దాదాపు మండలవ్యాప్తంగా) 114.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మృగశిరకార్తే మొదలు ఇప్ప టివరకు భారీ వర్షాలు లేక పోవడంతో చెరువులు, కుంటలు జలాశయాల్లో వరద నీరుచేరలేదు. కాగా శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం 8గంటల వరకు ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి చెరువులు కుంటలు, జలాశయాల్లో సుమారు 25 శాతం వరద నీరు వచ్చి చేరింది. భారీ వర్షంతో పాటు ముసురు వర్షం కురవడంతో మట్టి రహదారులు బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

భారీ వర్షానికి కూలిన ఇల్లు

నవీపేట,జూలై21: మండలంలోని ఫత్తేనగర్‌లో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నివాసపు ఇల్లు కూలింది. గ్రామానికి చెందిన రషీద్‌కుటుంబం ఇంట్లో నిద్రిస్తుండగా శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలింది. దీంతో బాధిత కుటుంబం నిరాశ్రయులయ్యారు. తమకు ప్రభుత్వం ద్వారా తగిన సహాయాన్ని ఇప్పించాలని వారు కోరారు.



కూలిన ఇల్లు

ఖిల్లా డిచ్‌పల్లి చెరువులోకి చేరిన నీరు

డిచ్‌పల్లి,జూలై 21: బంగాళ ఖాతంలో ఏర్పాడిన అల్పపీ డనంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలం లోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామ చెరువులోకి వరద నీరు వచ్చి చేరింది.ఆదివారం ఉదయం ను ంచే వర్షం ఉండటంతో జనజీవనం స్తంభించింది. మండల కేం ద్రంలో వ్యాపార సమూదాయలు తెరుచుకోలేదు. ఘన్‌పూర్ గ్రామ చెరువులోకి నీటి ప్రవహంమరింత పెరిగింది. దీంతో అన్నదా తలు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. వరుసుగా రెండు రోజులుగా వర్షాలు కురుస్తు న్నందున ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని డిచ్‌పల్లి ఎస్సై సూచనలు ఇస్తు ప్రకటన జారీ చేశారు.

తొర్లికొండలో ఘనంగా శ్రీవారి ఉంజల సేవ

జక్రాన్‌పల్లి,జూలై21: మండలంలోని తొర్లికొండ గ్రామంలో పౌర్ణమి సందర్భంగా ఆది వారం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉంజాల సేవ నిర్వహించారు. సుప్రభాత సేవ నిర్వహించారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉంజల సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాబివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో వన భోజనాలు

నవీపేట,జూలై21: మండలంలోనిరాంపూర్‌లో ఆదివారం వన భోజనాలు నిర్వహించారు. ఆషాడ మాసం ఆదివారాన్ని పురస్కరించుకుని గ్రామస్థులు వన భోజనాలకు తరలివెళ్లారు. పెద్దలు, పిల్లలు కలిసి సహపంక్తి భోజనం చేశారు.



రాంపూర్‌లో వన భోజనాలు చేస్తున్న దృశ్యం

చిన్నపాటి వర్షానికే.. ఇంట్లోకి నీరు



శిలా ఫలకం, ఇంట్లో నీళ్లు పడుతున్న దృశ్యం

మోస్రా,జూలై21: మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర నాటి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రెండు పడకల గదుల నిర్మాణంలో భాగంగా మోస్రా మండల కేంద్రంలో నిర్మించి లబ్ధిదారులకు అందజేశారు. సదరు కాంట్రాక్టర్ తప్పుడు ప్రణాళికలో నిర్మాణం చేపట్టగా లబ్ధిదారులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. చినుకు పడగానే ఇల్లు అంతా చిత్తడిగా మారుతుంది. ఫ్లోర్ పైన ఫ్లోరింగ్ సరిగా చేయక నీళ్లు ఎటు పోకుండా నిలకడగా ఉండడం వలన పైనుండి కిందకు నీరు కారుతుందని ఇంట్లో ఉండలేక ఇబ్బందులు పడుతున్నామని బాధితులు పేర్కొన్నారు. అదే విధంగా ఇల్లు ఇచ్చిన నాటి నుంచి గ్రామ పంచాయతీ మిషన్ భగీరథ గాని ఎటువంటి నీటి కుళాయి, నల్లాలు పెట్టలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు విచారణ చేసి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

చేపల వేటకు వెళ్లి జాలరి మృతి

ఆర్మూర్‌టౌన్,జూలై21:మండలంలోని సుర్బిర్యాల్ గ్రామానికి చెందిన పల్లికొండ లక్ష్మణ్ (29)అనే జాలరి చేపల వేటకువెళ్లి మృతి చెందినట్లుతెలిసింది. కుటుంబసభ్యులు,స్థానికుల సమాచారంమేరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో టీవీటీ గ్రూప్‌లో క్లీనింగ్ సెక్షన్‌లో పని చేస్తున్న లక్ష్మణ్ విధులు నిర్వహించుకొని శుక్రవారం రాత్రి ఇంటి నుంచి బయలు దేరాడు. దీంతో కుటుంబసభ్యులు చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతుకగా ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆదివారం ఉదయం సుర్బి ర్యాల్ గ్రామంలోని చెరువులో వల చుట్టుకొని మృతి చెందినట్టు తెలి సింది. విషయం తెలుసుకున్న తల్లి భూదేవి పోలీ సులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై అంజమ్మ సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అంజమ్మ తెలిపారు.



లక్ష్మణ్ (ఫైల్)

నేడు ఆశావర్కర్ల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా

పెద్దబజార్, జూలై 21: ఈనెల 22న ఆశావర్కర్ల సమస్యలపై కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. ఆదివారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18వేల ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం 15 రోజుల సమ్మె హామీలు ఆశావర్కర్ల 15 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలను ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమిషనర్‌కు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆశలకు గత 19 సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్వీస్ నిర్వహిస్తున్న వారికి పరీక్ష పేరుతో తొలగించాలని నిబంధనను ఎత్తివేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సుకన్య, పద్మ, సునీత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి వీడ్కోల సన్మానం

నందిపేట, జూలై21: నందిపేట మండలం వన్నెల్(కె) గ్రామంలోని గురుడి రెడ్డి కల్యాణ మండపంలో ఆదివారం ఇటీవల పదవి విరమణ చేసిన నందిపేట ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డికి వీడ్కోలు పలికారు. గ్రామస్తులతో పాటు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయన ను ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక యువకులు వేర్వేరుగా సన్మానించి ఆయన ము ఖ చిత్రంతో తయారు చేయించిన జ్ఞాపికను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఖుద్వాన్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ కార్తీక్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కాటిపల్లి కృష్ణారెడ్డి, సాయరెడ్డి, గంగారెడ్డి, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

రన్‌మారథాన్ అంబాసీడర్‌గా ఎంపికైన వేల్పూర్ వాసి గుగ్గిలం అశోక్

వేల్పూర్, జూలై21: ఆగస్టు 11వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న రన్‌మారథాన్ అంబాసీడర్‌గా వేల్పూర్ మండలానికి చెందిన గుగ్గిలం అశోక్ ఎంపికైనట్టు ఆయన మిత్రుడు ఏలేటి చిన్నారెడ్డి తెలిపారు. గుగ్గిలం అశోక్ ఐదు రాష్ట్రాలకు చెందిన క్రీడా కారులలో గుగ్గిలం అశోక్ రన్ మారథన్ అంబాసీడర్‌గా ఎంపికయ్యారని ఈ విషయమై గుగ్గిలం అశోక్ విషయాలను తెలిపే ఫ్లెక్సీలను రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం పట్ల వేల్పూర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ స్నేహితుడు అంబాసీడర్‌గా ఎంపికైన అశోక్‌ను ఆయన స్నేహితులు కృష్ణ, మహేష్, సునీల్, రాజేందర్‌లు అభినందించారు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి

ఖిల్లా, జూలై 21: చేపలవేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి నీటమునిగి మృతి చెందిన ఘటన ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల 80 క్వాటర్స్ నాగా రం ప్రాంతంలో ఆదివారం చోటు చేసుకుంది. నాగారంకు చెందిన షేక్ అక్బర్ (26) మరికొందరు కలిసి చేపల వేటకు నాగారంలోని చెరువుకు వెళ్లారు.కాగా ప్రమాదవశాత్తు చెరువులో పడిన అక్బర్ నీటమునిగి మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఐదోటౌన్ ఎస్సై అశోక్, అగ్నిమాపకశాఖ అధికారి నర్సింగ్‌రావు నేతృత్వంలో రిస్క్యూ టీమ్ చెరువు వద్దకు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని వెలకితీయడానికి అగ్నిమాపక శాఖ సిబ్బంది చెరువులో గాలించి బయటకు తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు విచారణ జరుపుతున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.



మృతుడు షేక్ అక్బర్

యువతి ఆత్మహత్య

మాక్లూర్,జూలై21: మాక్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మానిక్‌బంధార్‌తాండాకు చెందిన బానవత్ దివ్య(20) అనే యువతి ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎఎస్సై గంగాధర్ తెలిపారు. మృతురాలి దివ్య మానసిక స్థితి సరిగ్గా లేదని, అంతేగాక దృష్టి లోపి ఉండి జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఉదయం ఇంట్లో కిటికికి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డినట్టు ఆయన తెలిపారు. మృతురాలి తండ్రి అమర్‌సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

రుద్రూరు,జూలై 21: కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నగేష్‌రెడ్డి తెలిపారు.రైతు బీమాకు జూన్ 28, 2024 నాటికి ఆన్‌లైన్‌లో నమోదైన రైతుల వివరాలు వ్యవసాయశాఖ కు అందినట్లు తెలిపారు. నూతనంగా పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులకు రైతు బీమా వర్తింపజేస్తామన్నారు. ఇందుకు గాను దరఖాస్తులను ఆగస్టు 5వ తేదీ లోపు ఏఈవోలకు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను రైతులు అందజేయాలని సూచించారు. బీమా వర్తించాలంటే నిర్ణీత తేదీలోగా వివరాలన్నీ అందజేయాలని ఆయన కోరారు. అదే విధంగా రైతు బీమాలో తప్పుల సవరణకు ఈనెల 30వ తేది వరకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.

చికెన్ ధరలు





రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.100	రూ.220	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	రూ.105	రూ.225	రూ. 245

బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.74700	రూ.68,900	రూ.935

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : కల్కి(3డి తెలుగు) (11.00, 6.30)
: భారతీయుడు-2 (2.45)
: ట్విస్టర్స్ : (ఇంగ్లీష్) (10.15)

స్క్రీన్-2 : బ్యాడ్ న్యూజ్ (హిందీ) (10.45, 1.50, 7.25, 10.30)
: కిల్ (హిందీ) (4.55)

స్క్రీన్-3 : ట్విస్టర్స్ : (ఇంగ్లీష్) (10.15)
: డార్లింగ్ (1.05, 7.00, 10.20)
: జస్ట్ ఎ మినట్ (4.25)

స్క్రీన్-4 : డార్లింగ్ (10.40)
: ట్విస్టర్స్ : (ఇంగ్లీష్) (2.00, 7.30)
: ది బర్త్‌డే బాయ్ (4.50)
: పేక మేడలు (10.20)



ఉషాప్రసాద్ మల్టీఫ్లెక్స్..

స్క్రీన్-1 : కల్కి(తెలుగు) (12.35, 4.00, 7.25)
: డార్లింగ్ (10.50)

స్క్రీన్-2 : భారతీయుడు-2 (4.20, 10.45)
: కల్కి(తెలుగు) (10.00)

స్క్రీన్-3: కల్కి(తెలుగు) (10.50)
: భారతీయుడు-2 (1.00, 7.20)
: డార్లింగ్ (4.25)

దేవి : భారతీయుడు-2 (11.15, 2.15, 6.15, 9.15)

నటరాజ్ : క్రైమ్ రీల్ (11.15, 2.15, 6.15, 9.15)

విజయ్ : కల్కి (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్